RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే దిన పత్రిక

**మంచిమాట**

కూరలో కారం ఎక్కువైతే తినడానికీ మాటలో వెటకారం ఎక్కువైతే వినడానికీ కష్టంగా ఉంటుంది.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 222
మంగళవారం, జూలై 28, 2026, పేజీలు - 4 వెల : 2/-

## హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు
# మద్దతుగా రేవంత్ సర్కార్..!



**హైదరాబాద్, జూలై 27:** హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగ నాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణ యించినట్లు సమా చారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలు స్తోంది.లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటి షన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పు తుం దని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని అభిప్రాయపడింది.

# ప్రతిష్టంభనకు తెర
### రేపే కీలక బిల్లుపై చర్చకు అధికార, విపక్షాలు..!



**న్యూఢిల్లీ, జూలై 27:** నీట్ సహా పలు జాతీయ స్థాయి పరీక్షల్లో అక్రమాల నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు కేంద్రం పలు చర్యలు చేపట్టింది. ఇందులో ప్రభుత్వ పరీక్షల నిం ర్వహణ బిల్లులో కీలక సవరణలు చేసింది. అయితే ఈ బిల్లుపై చర్చకు ఇవాళ పార్లమెంట్ లో అధికార, విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపో వడంతో సభా కార్యకలాపాలు స్తంభించిపోయాయి. అధికార, విపక్షాలు ఏకాభిప్రాయానికి రావాలని స్పీకర్ కోరినా అంగీకరించకపోవడంతో లోక్ సభ ప్రతిష్టంభన కొనసాగింది. ఈ నేపథ్యంలో తెరవెనుక అధికార, విపక్షాలు ఇవాళ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.స్పీకర్ ఓం బిర్లా సూచన మేరకు ఈ కీలకమైన బిల్లులో విపక్షాలు సూచిస్తున్న సవరణలకు అధికార ఎన్డీయే అంగీకారం తెలిపినట్లు సమాచారం. దీంతో రేపు మంగళవారం లోక్ సభలో ఈ బిల్లుపై చర్చ జరగబోతోంది. ఇందులో ఇండియా కూటమి తరఫున విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలు, అలాగే అధికార ఎన్డీయే నుంచి మంత్రులు మాట్లాడబోతున్నారు. అనంతరం ప్రధాని మోడీ సమాధానం ఇవ్వబోతున్నారు.ఈ బిల్లుపై జరిగే చర్చలో నేతలు తెలిపారు.

# తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు..
### ఆ పోస్టులో కొనసాగనున్న కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, జూలై 27:** తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి సంస్థలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా సంస్థను విజయవంతంగా నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తించ నుం డగా.. రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవిని నియమి ంచారు. తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ, బతుక మ్మ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలక పాత్ర పోషిం చిన తమ సంస్థ.. కొత్త నాయకత్వంలో తన కార్యకలాపాలను మరింత విస్తరించనుందని కవిత వెల్లడించారు.తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు నియమితులయ్యారు. గత రెండు దశాబ్ ్దలుగా సంస్థను ముందుండి నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా మాత్రమే కొనసాగనున్నారు. ఈ నేపథ్య ంలో సంస్థ కొత్త అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవికి బాధ్యతలను అప్పగిస్తూ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన కవిత.. సంస్థ ప్రయాణంలో ఇది ఒక సరికొత్త అధ్యాయమని పేర్కొంది. భవిష్యత్తులో తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతామనే దృఢ విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే జాగృతి ప్రధాన ధ్యేయమని కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్న తరుణంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలనే సత్సంకల్పంతో 2006లో ఈ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి బలమైన సాంస్కృతిక రూపాన్ని అందించడంలో జాగృతి అగ్రగామిగా నిలిచిందని, మన ప్రాంత ప్రత్యేకతలను దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు నిరంతరం శ్రమించిందని వెల్లడి ంచారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని, కొత్త నాయకత్వంలో సంస్థ మరింత బలోపేతమవుతుందనే పూర్తి ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

### కేసీఆర్.. సింగరేణికి తీరని
# ద్రోహం చేశారు
## : కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ, జూలై 27:** దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్,
కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించండి..
### తెలంగాణ సీఎస్‌కు హైకోర్టు సంచలన ఆదేశాలు






**హైదరాబాద్, జూలై 27:** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని సీఎస్‌ను ఆదేశించింది. లోతుకుంట భూముల కేసు విచారణ సంద ర్భంగా ఆయనపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని పేర్కొన్న ధర్మా సనం.. ఆ పదవిలో కొనసాగకూడదని తేల్చి చెప్పింది. హైకోర్టుకు రంగనాథ్ బేషరతుగా క్షమాపణలు చెప్పినా.. ఒక ఉన్నతాధికారి కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది.హైదరాబాద్ నగర పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ ఆక్రమణలను అడ్డుకోవడం.. చెరువులు, కుంటలు, పార్కులను రక్షించడం కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రాకు కమిషనర్‌గా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌పై తెల ంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి ఏవీ రంగ నాథ్‌ను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్లు 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

# విజయ్ సర్కార్‌కు షాక్..
### కరూర్ బాధితులకు ఇచ్చిన ఉద్యోగాలు రద్దు చేసిన మద్రాస్ హైకోర్టు



**తమిళనాడు:** తమిళనాడులోని విజయ్ సర్కార్‌కు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. కరూర్ తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీవీకే విజయ్ సర్కార్ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల్ని కోర్టు రద్దు చేసింది. ఈ ఉద్యోగాల నియామకం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు అభిప్రా యపడింది. గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ ఆధ్వర్యంలో విజయ్ బహిరంగ సభ నిర్వ హించారు. ఈ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తానని విజయ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారం చేపట్టిన తర్వాత సీఎం విజయ్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్ శక్తివేల్ ఆధ్వర్యంలోని బెంచ్ సోమవారం విచారణ జరిపింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16లను ఉల్లంఘించడమే అని కోర్టు అభిప్రాయపడింది. ఒకవేళ ఇలా బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తే, భవిష్యత్‌లో ఈ తరహా ఉద్యోగాల కేటాయింపునకు ఇది తలుపులు తెరిచినట్లు అవుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. చాలామంది బాధితులు ఇదే రకంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే పరిస్థితి వస్తుందని హైకోర్ట్ బెంచ్ వ్యాఖ్యానించింది.ప్రభుత్వం ఇలాంటి ఆదేశాలు జారీ చేసేముందు రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించింది. "ఉద్యోగాల్ని రాష్ట్ర ప్రభుత్వం అలా ఇచ్చేయకూడదని, అది కష్టపడి సాధించుకోవాలని, దాని విలువను, గౌరవాన్ని ప్రభుత్వం గుర్తించాలి. చాలామంది వ్యాఖ్యానించింది.

# ట్రంప్ కు ఇరాన్ ఝలక్
### యుద్ధం ఆపేశాక ఇదే తొలిసారి..!



**అమెరికా:** ఇరాన్ పై అమెరికా ప్రారంభించిన యుద్ధం తాజాగా ముగిసిపోయినట్లే కనిపించి తిరిగి ప్రారంభమైంది. అయితే మళ్లీ అకస్మాత్తుగా నిలి చిపోయింది. దీంతో ఈ రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొ ంది. అయితే ఉన్నట్లుండి యుద్ధాన్ని ఆపేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఇరాన్ తో చర్చలు జరుగుతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. కానీ ట్రంప్ వాదనను ఇరాన్ ఇవాళ తోసిపుచ్చింది. అంతే కాదు ఇలాంటి చర్చలు జరపడం తమ డీఎన్ఏలోనే లేదని తేల్చిచెపే సింది.అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్ వాదనను టెహ్రాన్ ఇవాళ ఖండించింది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఎలాంటి చర్చలు జరగడం లేదని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆ దేశం అమెరికాతో ఎలాంటి చర్చలలో పాల్గొనడం లేదని, చర్చలను పునఃప్రారంభించాలని టెహ్రాన్ కోరిందన్న ట్రంప్ తేల్చేసింది.

## విద్యార్థుల మానసిక పరిస్థితి
# అంచనా వేసేందుకు నిపుణుల సేవలు.!





**అమరావతి:** రాష్ట్రంలోని విద్యార్థులకు మానసిక పరీక్షలు నిర్వహించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్టీజీఎస్ సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. ఈ సమావేశంలో రంపచోడవరానికి చెందిన శివాని అనే విద్యార్థిని ఆత్మహత్య ఘటనను ప్రస్తావించారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు సైకోమెట్రిక్ టెస్టులు చేయించాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఈ నేప థ్యంలో విద్యార్థుల మానసిక పరిస్థితిని తెలుసుకునేందుకు నిపుణుల సేవలు తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పోల వరం జిల్లా రంపచోడవరంలో పదో తరగతి విద్యార్థిని శివాని ఆత్మహత్య ఘటన ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా చర్చనీ యాంశమ వుతోంది. ఇటీవల జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో ఉత్సాహంగా ప్రసంగించి సీఎం చంద్రబాబు అభినందనలు అందుకున్న శివాని.. అనుకోని రీతిలో ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రంలో సంచలనం రేపింది. ఈ ఘటనపై సీఎం చంద్రబా బుతో పాటుగా పలువురు మంత్రులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని చంద్రబాబు అన్నారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి సోమవారం రోజున చంద్రబాబు సమీ క్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో శివాని మృతి అంశాన్ని ప్రస్తావించిన చంద్ర బాబు.. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవాలని ఆదేశించారు. టీచర్లకు అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించినట్లు వివరించారు.

# చిన్న శ్రీశైలంలో ఘనంగా ఆషాడ మాస సోమవారం అన్నదాన మరియు రుద్ర హోమ కార్యక్రమం





అమీన్ పూర్, జులై 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ఆషాడ మాసం సోమవారాన్ని పురస్కరించుకుని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో టెంపుల్ ఆధ్వర్యంలో రుద్ర హోమం మరియు అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విచ్చేసిన సుమారు 350 నుండి 400 మంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు మరియు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దేవనాదం మరియు చైర్మన్ సుధాకర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. చిన్న శ్రీశైలంగా భావించే మన భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రతి సోమవారం ఉదయం భక్తిశ్రద్ధలతో రుద్ర హోమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాము. అనంతరం అన్నదాన కార్యక్రమం ఎంతో అద్భుతంగా జరుగుతోంది. భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారి దర్శనం మరియు హోమం ముగిసినంతరం, ఈ అన్న ప్రసాదంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు," అని వారు తెలిపారు. భక్తుల విరాళాలు – ప్రత్యేక ఆహ్వానంభక్తుల సహకారం: ఈ పవిత్ర అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి భక్తులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి తమ వంతు విరాళాలు అందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ర్విరామ సేవ: ప్రతి సోమవారం రుద్ర హోమంతో పాటు నిర్విరామంగా కొనసాగే ఈ అన్నదాన సేవను మరింత మంది భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇంకా ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలివచ్చి, సోమవారాల్లో నిర్వహించే రుద్ర హోమంలో పాల్గొని, స్వామివారి కృపతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించి తరించాల్సిందిగా ఆలయ ఈవో దేవనాదం మరియు చైర్మన్ సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ పరిధిలో వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం



సంగారెడ్డి బ్యూరో, జులై 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. లలితా దేవి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని వివిధ కార్యక్రమాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధన, సేవల నాణ్యత, పెండింగ్ అంశాలు, రికార్డుల నిర్వహణ మరియు నివేదికల సమర్పణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ, ప్రతి కార్యక్రమ అధికారి తమ పరిధిలోని పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఆరోగ్య సూచికలను మరింత మెరుగుపరిచేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అలాగే, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, ఎప్పటికప్పుడు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు డాక్టర్ నాగనిర్మల, డాక్టర్ శశాంక్ దేశ్‌పాండే, డాక్టర్ లక్ష్మి శైలజ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మనోహర్ రెడ్డి, డాక్టర్ దీప్తి, డాక్టర్ రజనీ, డాక్టర్ శశి కిరణ్ తో పాటు వివిధ కార్యక్రమాల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గీతం నృత్య స్టూడియోలను ప్రారంభించిన కళైమామణి నందిని రమణి





పటాన్ చెరు, జులై 27: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పండితురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళైమామణి నందిని రమణి, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కొత్తగా స్థాపించిన నృత్య స్టూడియోను సోమవారం ప్రారంభించారు. ఈ అత్యాధునిక సౌకర్యాలు, కళా విద్యను బలోపేతం చేయడానికి, సృజనాత్మక అభ్యాసం, కళాత్మక నైపుణ్యం కోసం విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడానికి గీతం నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. తొలుత ఆమె గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్ కార్యక్రమంలో 'నృత్యం, సంస్కృతి, సమాజం' అనే అంశంపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు. నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నృత్యం, సంస్కృతి, సమాజం మధ్య ఉన్న విడదీయరాని బంధాన్ని నందిని రమణి అనర్గళంగా వివరించారు. ప్రదర్శన కళలు భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, అలాగే వ్యక్తిగత శీలాన్ని, సామూహిక గుర్తింపును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. ప్రఖ్యాత విదుషి టి. బాలసరస్వతితో తనకున్న అనుబంధానికి సంబంధించిన మధుర జ్ఞాపకాలను కూడా ఆమె పంచుకున్నారు. భారతదేశపు అత్యంత విశిష్టమైన శాస్త్రీయ నృత్య సంప్రదాయాలలో ఒకటైన దాని గురించి విద్యార్థులకు అరుదైన అంతర్దృష్టులను అందించారు. అలాగే పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగంలోని ఒక జావళి ఆకర్షణీయమైన ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ జావళిని ఆమె బాలమ్మ (విదుషి టి.బాలసరస్వతి) వద్ద నేరుగా నేర్చుకున్నారు. ఆమె ప్రదర్శన, విద్యార్థులు, అధ్యాపకులకు ప్రఖ్యాత బాలసరస్వతి శైలి యొక్క ప్రామాణిక అనుభూతిని అందించడమే గాక, ఉత్సాహభరితమైన ప్రశంసలను అందుకుంది. నందిని రమణి విజ్ఞానదాయమైన సంభాషణకు లలిత, ప్రదర్శన కళల విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆమె పర్యటన, భారతదేశపు కాలాతీత శాస్త్రీయ నృత్య వారసత్వం పట్ల, సమకాలీన సమాజంలో దాని నిరంతర ప్రాముఖ్యత పట్ల విద్యార్థులలో లోతైన అవగాహనను పెంపొందించడానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొంది.

# నేటి నుంచి విత్తనాల విక్రయాలు ప్రారంభం



కొల్చారం, జూలై 27, ( మెదక్ టుడే న్యూస్):

ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఏర్పడిన వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాల విక్రయ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో జూలై 27 నుంచి 29 వరకు కొల్చారం మండల కేంద్రాల్లో ప్రత్యేక విత్తన మేళాలను నిర్వహించి రైతులకు విత్తనాలను అందుబాటులో ఉంచనుంది. మొక్కజొన్న, కందులు, సజ్జలు, కూరగాయల విత్తనాలు తదితర పంటల విత్తనాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన అనంతరం తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ రోజు కొల్చారం రైతు వేదికలో విత్తన మేళా నిర్వహించారు. అలాగే జూలై 28న రంగంపేట్ ప్యాక్స్ కార్యాలయంలో, జూలై 29న యేనగాండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో విత్తన మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సైబరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై ఉద్యమం..

- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం
- పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.



సైబరాబాద్,జూలై,27, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)




ప్రపంచంలో ప్రముఖ నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అవినీతి ఆరోపణలు,పట్టణ ప్రణాళికలో లోపాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నగరాన్ని అక్రమ నిర్మాణాల నుంచి రక్షించాలనే లక్ష్యంతో ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుత ఉద్యమానికి సిద్ధమైనట్లు ఉద్యమకారులు ప్రకటించారు. నగరవ్యాప్తంగా అనుమతులు లేకుండా భవనాల నిర్మాణం, సెల్లార్ల నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన, సెట్బ్యాక్‌లను పాటించకుండా చేపడుతున్న నిర్మాణాలు పెరుగుతున్నాయని ఆరోపించారు. వీటిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోందని విమర్శి ంచారు. అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులు ప్రజావాణిలో నమోదు అవుతున్నప్పటికీ, వాటిపై సకాలంలో విచారణ, సీజ్‌లు లేదా కూల్చివేతలు జరగడం లేదని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పారదర్శక విచారణ నిర్వహించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు లేవనెత్తుతున్న ప్రధాన ప్రశ్నలు ప్రజావాణిలో నమోదైన ఫిర్యాదులపై వెంటనే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సెల్లార్లు, సెట్బ్యాక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న భవనాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదుచట్టాన్ని ఉల్లంఘిస్తున్న నిర్మాణాలను ఎందుకు సీజ్ చేయడం లేదా కూల్చివేయడం లేదు? పట్టణ ప్రణాళిక వ్యవస్థలో పూర్తి పారదర్శకతను ఎప్పుడు తీసుకువస్తారు ప్రభుత్వం,సంబంధిత అధికారులు ఈ ప్రశ్నలకు ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వడంతో పాటు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని సైబరాబాద్ నగరాన్ని రక్షించాలని ఉద్యమకారులు కోరుతున్నారు.

# ముగ్గురు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి

- పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుంది
- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- మెదక్ జిల్లా ఎస్పీడి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్,జూలై,27,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )

మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు, జైపాల్‌రెడ్డి, కృష్ణమూర్తిలకు ఎస్సైలుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్.. పదోన్నతి పొందిన అధికారులకు ఎస్సై ర్యాంక్ చిహ్నాలను అలంకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుందని, అధికారులు తమ విధులను అంకితభావంతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతల్లో రాణిస్తూ పోలీస్ శాఖకు, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# వరి వద్దు.. ఆరుతడి పంటలే మేలు!

ఇంటిగ్రేటెడ్ వ్యవసాయంతో అధిక ఆదాయం సాధించండి: కలెక్టర్ ప్రతిమా సింగ్ఫ్





మెదక్,జూలై,27,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )

ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. సోమవారం కౌడిపల్లి రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించిన కలెక్టర్, రైతులు ప్రభుత్వ విత్తన మేళాలను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలు, కూరగాయల సాగు, పశుసంవర్ధకాన్ని కలిపి ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం చేపడితే ఏడాది పొడవునా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. జిల్లాలో నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని,రైతులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.

# నడవలేని వృద్ధుడి కన్నీటి వ్యథ..వెంటనే స్పందించిన ఎస్పీ

**- ప్రజావాణికి నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



మెదక్,జూలై,27,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ వృద్ధుడి దీనస్థితి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు దృష్టిని ఆకర్షించింది. నడవలేని స్థితిలో ఉన్న నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భద్రయ్య (75) పోలీస్ కార్యాలయానికి రావడాన్ని రిసెప్షన్ సిబ్బంది సరిత గమనించి వెంటనే ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.వృద్ధుడి పరిస్థితిని తెలుసుకున్న ఎస్పీ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా తన కార్యాలయం నుంచి బయటకు వచ్చి భద్రయ్య వద్దకు వెళ్లి, ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన సమస్యను అడిగి తెలుసుకున్నారు.తనకు చెందిన 36 గుంటల భూమిని తన ఇద్దరు కుమారులు నోముల రాజు, నోముల శ్రీనివాస్ తనకు తెలియకుండా తమ పేర్లపై అక్రమంగా పట్టా పుస్తకాలు చేసుకున్నారని భద్రయ్య కన్నీటి పర్యంతమవుతూ ఎస్పీకి వివరించారు.అంతేకాకుండా, తన కుమార్తె లావణ్యను ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, తనను సరిగా చూసుకోవడం లేదని, అన్నం కూడా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధుడి బాధను సానుభూతితో విన్న జిల్లా ఎస్పీ వెంటనే స్పందించారు. బాధితుడికి అండగా నిలుస్తూ,సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ ఎస్ఐ రంజిత్‌రెడ్డికి ఫోన్ ద్వారా ఆదేశించారు. బాధితులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# బాలికను వేధించిన కేసులో నిందితుడికి ఏడాది జైలు.. రూ.20 వేల జరిమానా

**- లవ్ లెటర్ రాసి.. బెదిరింపులకు పాల్పడిన యువకుడికి జైలు శిక్ష**
**- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

మెదక్,జూలై,27,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )




ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానంటూ లేఖ రాసి వేధించిన కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు తీర్పు వెలువరించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.చాకలి కుమార్ (21) టిప్పర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానని చెబుతూ లవ్ లెటర్ రాశాడు.ఆ లేఖను బాలికకు ఇవ్వాలని తన స్నేహితుడు మహేష్‌కు ఇచ్చాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు తెలపగా, వారు గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పెద్దలు కుమార్‌ను పిలిపించి ప్రశ్నించగా,లేఖ తానే రాసినట్లు అంగీకరించాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న కుమార్ 19-02-2023న సాయంత్రం 5 గంటల సమయంలో గ్రామ పెద్దల దృష్టికి విషయం తీసుకెళ్లినందుకు బాలిక తల్లిదండ్రులను బూతు మాటలతో దూషిస్తూ, వారిని చంపి జైలుకు వెళ్తానంటూ బెదిరించాడు. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులు శివంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ, కేసు దర్యాప్తు అధికారి రవికాంత్‌రావు కేసు నమోదు చేసి, పూర్తి స్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య కోర్టులో వాదనలు వినిపించారు.పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడు కుమార్‌కు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ ఆనంద్, భరోసా లీగల్ అడ్వైజర్ శ్వేతా సహకరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఆనందంగా ఆషాడ మాస ఉత్సవాలు.

**- యోగా లింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం....**



రాజాపేట, జూలై 27

రాజపేట మండలం రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సిద్దిపేటకు చెందిన యోగ లింగేశ్వర స్వామి వైశ్య కమిటీ సభ్యులు సోమవారం ఆషాడ ఉత్సవాలు జరుపుకున్నారు. శ్రీ స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించి, గోరింటాకు ఉత్సవాలు జరుపుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. శ్రీ స్వామివారి రథాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షణ చేయించి శ్రీ స్వామివారి నామ జపం చేశారు. సామూహికంగా భోజనాలు చేయగా ఆలయ నిర్వాహకులు దాతలను సత్కరించారు. గోపిశెట్టి ప్రకాశం, కాచం కాశీనాథ్, దొడ్డ లచ్చన్న, కొత్త శ్రీనివాస్, కాపర్తి నరేష్, నాయకం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ముసుగులో గుండాయిజం.?

**- దాము మహేందర్ యాదవ్ గుండాలతో రిపోర్టర్‌పై దాడి సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**
**- హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జర్నలిస్టు సంఘాల డిమాండ్**
**- జర్నలిస్టుల భద్రతకు ముప్పు తలపెడుతున్న వారిపై చర్యలేవి.?**



హైదరాబాద్,జూలై,27, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)

హైదరాబాద్‌లో నాగ ఫణీంద్ర జర్నలిస్టుపై జరిగిన దాడి ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి (అఫీషియల్ స్పోక్స్‌పర్సన్) దాము మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కొందరు వ్యక్తులు జర్నలిస్టు దామెర నాగ ఫణీంద్రపై దాడి చేశారనే ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ ఘటనను జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.సంబంధం లేని అంశంలో రౌడీ మూకలను పురికొల్పి జర్నలిస్టుపై దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, అధికార పార్టీ పేరును అడ్డం పెట్టుకుని ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజాలను వెలికితీసే పాత్రికేయులపై భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జర్నలిస్టు సంఘాలు పేర్కొంటున్నాయి.ఈ ఘటనపై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సాధారణ కేసులతో సరిపెట్టకుండా హత్యాయత్నం (అటెంప్ట్ టు మర్డర్) కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దాడికి పాల్పడిన వారితో పాటు, దాడికి ప్రేరేపించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి. అధికార పార్టీ ఓ నాయకుడి అండ ఉందనే ధైర్యంతో కొందరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ప్రజలకు రక్షణ ఎక్కడ దొరుకుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.రాజకీయ నాయకులను అంటూ విర్రవీగుతూ మీడియా స్వేచ్ఛపై దాడులు సహించబోమని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం స్పష్టం చేసింది.జర్నలిస్టు దామెర నాగ ఫణీంద్రపై జరిగిన దాడిని ఖండిస్తూ పలువురు పాత్రికేయులు సంఘీభావం ప్రకటించారు.ఈ ఘటనలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇదే క్రమంలో జర్నలిస్టుల ప్రతినిధులు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను కలిసి, దాడికి సంబంధించి హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. దాము మహేందర్ యాదవ్ రౌడీయిజం పై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పందించి, వాస్తవాలను వెలికితీసి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకొని, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే వారిని సస్పెండ్ చేయాలని పలువురు జర్నలిస్టులో డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టి, నిందితులపై చట్టప్రకారం చర్యలు ప్రజలు,జర్నలిస్టుసంఘాలుడిమాండ్ చేస్తున్నాయి.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

**-జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా**







న్యూఢిల్లీ,జూలై,27,(మెదక్ టుడే)

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు.ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు,ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, మహబూబ్ అలీ, వెంకటయోగి రఘురామ్ సినియ జెర్నలిస్ట్ సంఘీభవం తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ,రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం,జర్నలిస్టుల రక్షణ చట్టం,నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు,జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

# చేగుంట లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రాజనకు రామచంద్రం ప్రమాణస్వీకారం

**- పేదల సేవలోనే లయన్స్ క్లబ్ సార్థకత: కౌన్సిల్ చైర్‌పర్సన్ ఏ. అమర్‌నాథ్ రావు**
**- చేగుంట లయన్స్ క్లబ్ 30వ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహణ**







చేగుంట, జులై 27 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట (320ఇ) 30వ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిల్ చైర్‌పర్సన్ ఏ. అమర్‌నాథ్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎక్కడ సేవా అవసరం ఉంటుందో అక్కడ లయన్స్ క్లబ్ ముందుండి ప్రత్యక్షమవుతుందని, బాధితులకు, పేదలకు ఎల్లవేళలా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించడం, విపత్తులు సంభవించినప్పుడు వరద బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ ఆసుపత్రులలో ఐసీయూ బెడ్స్ లాంటి మౌలిక వసతులు కల్పించడంలో లయన్స్ సంస్థ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒక పేద బాలిక బి.ఈడి పూర్తి చేయడానికి కావలసిన పూర్తిస్థాయి ఫీజును చెల్లించి, ఆమె ఉన్నత ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు మార్గం సుగమం చేసిన ఉదంతాన్ని గుర్తుచేస్తూ, సేవే పరమావధిగా క్లబ్ సభ్యులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా న్నుకోబడిన ప్రెసిడెంట్ రాజనకు రామచంద్రం మాట్లాడుతూ.. సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ, లయన్స్ క్లబ్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ మహోత్సవంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టీవీ చారి, నూతన కార్యవర్గ సభ్యులైన సెక్రటరీ బుర్కు నాగరాజు, ట్రెజరర్ దుర్గం అనిల్ కుమార్, ప్రత్యేక అతిథులు మర్రి ప్రవీణ్, రాం ఫణిధర్ రావులతో పాటు గత లయన్స్ ఇయర్ బాధ్యతలు నిర్వహించిన ఎం.వి. శ్రీనివాస్, పులవేని నాగరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సెక్రటరీలు ద్యావ లింగమూర్తి (వెటర్నరీ క్యాంప్ ఇన్చార్జ్), ఆకుల సుఖేందర్ (మెగా హెల్త్ క్యాంప్ ఇన్చార్జ్), జోన్-3 చైర్‌పర్సన్ గర్దాస్ మనోహర్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్లు ఒంటరి రామిరెడ్డి (ఎన్విరాన్మెంట్ ఇన్చార్జ్), స్వర్గం స్థిరాములు (హెల్త్ క్యాంప్స్ ఇన్చార్జ్), మంచికట్ల శ్రీనివాస్ (ఐ స్క్రీనింగ్ ఇన్చార్జ్), దాసోజు వీరబ్రహ్మం (డయాబెటిక్ క్యాంప్స్ ఇన్చార్జి)లతో పాటు క్లబ్ సభ్యులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# ఆధార్ వివరాలు తప్పనిసరిగా నవీకరించుకోండి: అదనపు కలెక్టర్ నగేష్



మెదక్,జూలై,27,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి) ప్రతి పౌరుడు తమ ఆధార్‌లోని వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకింగ్, విద్య, ఆరోగ్య సేవలు తదితర ప్రయోజనాలు పొందేందుకు ఆధార్ వివరాలు సక్రమంగా ఉండటం అవసరమన్నారు.0--5 సంవత్సరాల పిల్లలకు మొదటిసారి ఆధార్ నమోదు ఉచితమని, అలాగే 5--15 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలని తెలిపారు.ఆధార్ నమోదు లేదా నవీకరణ కోసం సమీపంలోని ఆధార్ కేంద్రాలు, పోస్టాఫీసులు, బ్యాంకులను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్, మీ సేవ నిర్వాహకుల పాల్గొన్నారు.

# రెండు నెలల్లో 90% స్త్రీ నిధి రుణాల రికవరీ సాధించాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్,జూలై,27,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )

జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, వచ్చే రెండు నెలల్లో 90 శాతం రికవరీ సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్త్రీ నిధి సమీక్ష కమిటీ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, అడిషనల్ డీఆర్‌డీఓ సరస్వతి, మెప్మా పీడీ హనుమంతరెడ్డితో కలిసి కలెక్టర్ జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ, పెండింగ్ బకాయిలు, మండలాల వారీ పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.రికవరీ శాతం తక్కువగా ఉన్న మండలాల ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులను నేరుగా ప్రశ్నించిన కలెక్టర్, వెనుకబడిన కారణాలను విశ్లేషించి ఆయా మండలాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీ నిధి రికవరీలో జిల్లా 46వ స్థానంలో ఉందని పేర్కొంటూ, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రికవరీ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో 605 వీవోలు ఉన్నాయని,రికవరీ తక్కువగా ఉన్న వీవోల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి రుణగ్రహీతలకు అవగాహన కల్పించి వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వచ్చే రెండు నెలల్లో 90 శాతం రికవరీ లక్ష్యంగా ప్రతి రోజు ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులురికవరీ పురోగతి నివేదికలు సమర్పించాలని,రోజువారీ సమీక్షలు నిర్వహించాలని సూచించారు.మెరుగైన పనితీరు కనబరిచిన మండలాలను అభినందిస్తామని,నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారణ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించి,మహిళా సంఘాలకు మరింత ఆదాయ వనరులు కల్పించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.స్త్రీ నిధి జోనల్ మేనేజర్ టి.వి. రవికుమార్ మాట్లాడుతూ,మండలాల వారీగా ప్రత్యేక రికవరీ ప్రణాళికలు రూపొందించి వీవోలు, ఏపీఎంలు, మండల సమాఖ్యలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బకాయిలు ఉన్న మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి, అవసరమైతే ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని చెప్పారు.సకాలంలో రుణాలు చెల్లించే సంఘాలను ప్రోత్సహించడంతో పాటు, రికవరీలో వెనుకబడిన మండలాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డీఆర్‌డీఓ సరస్వతి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ గంగారం, ఏపీఎంలు,మండల సమాఖ్య అధ్యక్షులు, వీవోలు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆస్పత్రి కోసం కేంద్ర మంత్రి మన్సుఖ్ ను కలిసిన మంత్రి వివేక్,ఎంపీ వంశీకృష్ణ



పెద్దపల్లి,జులై 27

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రామగుండం ప్రాంత ప్రజలు ముఖ్యంగా సింగరేణి కార్మికుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ను కలిసి రామగుండం ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో సుమారు ?150 కోట్లతో రామగుండం ఈఎస్ఐ ఆస్పత్రి ప్రాజెక్టుకు ఆమోదం లభించి,టెండర్ దశ వరకు వెళ్లినప్పటికీ అనంతరం పనులు నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు పునరుద్ధరణకు సంబంధించి సమగ్ర వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు.కేంద్ర మంత్రి ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడంతో వేలాది మంది సింగరేణి కార్మికులు,ఈఎస్ఐ లబ్ధిదారులు మెరుగైన వైద్య సేవల కోసం ఇబ్బందులు పడుతున్నారని,అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం అత్యవసరమని ఎంపీ వంశీకృష్ణ కేంద్ర మంత్రికి వివరించారు.ఈ ఆస్పత్రి నిర్మాణం ప్రారంభమయ్యే వరకు తాను నిరంతరం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూ రామగుండం ప్రజలకు మరియు సింగరేణి కార్మికులకు న్యాయం జరిగేలా పోరాటాన్ని కొనసాగిస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు."రామగుండం ప్రజల ఆరోగ్య హక్కు కోసం,సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఈ ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు మా ప్రయత్నాలు ఆగవు" అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.

# పటాన్ చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్ చెరు, జులై 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, పటాన్ చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందాలంటే అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలు సమర్పించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.మినీ ఇండియాగా పటాన్ చెరు: భిన్న సంస్కృతులకు నిలయమైన మినీ ఇండియా పటాన్ చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం వరకు కేవలం 61.21 శాతం మాత్రమే నమోదు జరిగిందని తెలిపారు.బూత్ స్థాయి నాయకుల అప్రమత్తత: బీఆర్ఎస్ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు సీనియర్ నాయకులు ప్రతిరోజూ కాలనీల్లో పర్యటించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనని ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి, వారి వివరాలు నమోదు చేసుకునేలా పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓట్ల తొలగింపుపై హెచ్చరిక: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు మరియు కార్యకర్తల ఓట్లను తొలగించే అవకాశం ఉందని, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహణ: ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతున్న నేపథ్యంలో, రాబోయే వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని ఆదేశించారు.సమిష్టి కృషితో ప్రథమ స్థానం: అందరి సమిష్టి కృషితో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, పాండు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మరియు సీనియర్ నాయకులు ఉపేందర్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కొమరయ్య, రామకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో నాలుగు రకాల చెత్త వేరు చేసే విధానం పై అవగాహన...!





బచ్చన్నపేట, జూలై 27:

బచ్చన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు నాలుగు రకాల చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్త, గృహ ప్రమాదకర చెత్త, శానిటరీ చెత్తలను వేర్వేరుగా సేకరించి నిర్వహించే అలవాటు చేసుకోవాలని సూచించారు.అలాగే ఇంటి చెత్తను రోడ్లపై, కాలువల్లో లేదా ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా, గ్రామపంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్‌కే అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన బచ్చన్నపేట నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం..

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-పటాన్ చెరు లో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు**





పటాన్ చెరు, జులై 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

అత్యంత సామాన్య కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి.. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్ గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోనే ఆయన కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకంపైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, అశోక్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం హెడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ ఎన్ అశోక్



హైదరాబాద్ జూలై 27 ఉస్మానియా విశ్వవిద్యా లయం రాజనీతి శాస్త్ర విభాగనీ కి హెడ్ గా బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ శ్రీలత మేడంకు పూల మొక్క ను అందించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకు న్న డాక్టర్ ఎం అశోక్ ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కురిషిద్ మియా ..డాక్టర్ వెంకటేశం కల్తి. ఎర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..